సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 16 ఏప్రిల్ 2024 పేజీలు 11

## ఎల్బీనగర్‌లో

# త్రిముఖ పోరు



- ఓటర్లను ఆకట్టుకునే పనిలో అభ్యర్థులు
- రెండు ఎన్నికలలో టిడిపి, కాంగ్రెస్‌కే జై
- ఇప్పటి వరకు బోణీ కొట్టని కారు పార్టీ
- తెరపైకి లోకల్ సెంటిమెంట్
- గెలుపుపై మూడు పార్టీల అభ్యర్థులు ధీమా

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్లో మాత్రం రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు నువ్వా.. నేనా..? అనే రీతిలో ప్రచారం చేస్తున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాల్లో పోటీ హోరా హోరీగా సాగుతోంది. 33 లక్షల ఓటర్లు ఉన్న మల్కాజ్గిరి సెగ్మెంట్లో గెలువు పోరు కోసం అభ్యర్థులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ప్రధానంగా ఐదు లక్షల పైగా ఓటర్లు

మిగతా 2లో

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా

# ముందుకు సాగాలి

**రంజిత్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : టీపీసీసీ ఉపాధ్యక్షులు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి వేం నరేందర్ రెడ్డి**

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి వేం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మియా పూర్ లోని నరేన్ గార్డెన్ లో నిర్వహించిన శేరిలింగం పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఈ సమావేశంలో శేరిలింగ ంపల్లి అబజర్వర్, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,

మిగతా 2లో







## మల్కాజ్‌గిరిని

# అభివృద్ధి చేస్తా



**ఈటల రాజేందర్**

నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటరీ అభివృా ఎద్ధికి కట్టు బడి ఉంటానని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం బాచుపల్లి హరితవనం కాలనీ నందు భారీ సభ నిర్వహించారు. ఈ సభలో భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటరీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో

మిగతా 2లో

# పద్మారావు గౌడ్ ప్రచారం ప్రారంభం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగం గా బౌద్ధ నగర్ డివిజన్ పార్సి గుట్ట లో బి.ఆర్.ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మొదలు పెట్టిన సికింద్రాబాద్ పార్లమె ంట్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్..స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , మహిళలు మంగళ హారతులతో పద్మారా వు గౌడ్ కు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. సంజీవ పురం , అశోక్ నగర్ , మధుర నగర్‌లతో పలు

మిగతా 2లో

సూర్య

మంగళవారం
16 ఏప్రిల్ 2024

# మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేస్తా

**మొదటి పేజీ తరువాయి :**ఒకటో డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు దంపతులతో పాటు వందలాది మంది కార్యకర్తలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బిజెపిలో చేరిన వారందరికీ ఈటల రాజేందర్ పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రాజకీయ భవిష్యత్తుపై నమ్మకంతో ఈరోజు జాయిన్ అయినా కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావుకు ఇచ్చిన మాటకి కట్టుబడి రాజకీయ భవిష్యత్ కి హామీ ఇస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి గద్దనెక్కి అమలు చేయడానికి ఖజానాలో డబ్బులు లేక ప్రజలను నట్టేట మంచిందన్నారు. ప్రజలందరూ మళ్లీ మోడీ ప్రభుత్వానికి పటం కట్టాలని, మల్కాజ్గిరి పార్లమెంటరీలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర నిధులు ఎక్కువ మొత్తంలో తెచ్చి అభివృఎద్ధి చేస్తామని అన్నారు. మోడీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో భారతదేశాన్ని ఆర్థిక, వాణిజ్య, సైనిక శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే అగ్రదేశాల సరసన నిలపడం మోడీ ప్రభుత్వానికి ఘనత దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఐదవ ఆర్థిక వ్యవస్థ దేశంగా, ప్రపంచ దేశాలకి కరోనా టీకాలను అందించిన దేశంగా, ప్రపంచ దేశాలు భారత దేశ దౌత్య సంబంధాల కోసం ఎదురుచూసే విధంగా తయారు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర నిర్మాణం, కాశ్మీర్ సమస్య పరిష్కారం, పాకిస్తాన్ చైనాతో బోర్డర్ సమస్య, ఉగ్రవాద సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న మోడీ ప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పిన విధంగానే మౌలిక వసతుల కల్పనకు నిధుల కేటాయింపు మల్కాజిగిరిలో బిజెపి అభ్యర్థి గెలుపు ద్వారా సాధ్యం అవుతుందని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజిగిరి బిజెపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్ ను గెలిపిస్తే ప్రజల మెచ్చే నాయకుడిగా పనులు చేస్తానని, నీతి నిజాయితీతో పని చేయడమే కాదు మా మల్కాజిగిరి ఎంపీ అని కాలార్ ఎగరేసి చెప్పుకునే విధంగా ఉంటానని, మల్కాజిగిరి అభివృఎద్ధికి మనసా, వాచా కర్మణా కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా ఇంచార్జ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భరత్ సింహారెడ్డి, కూకట్పల్లి అసెంబ్లీ కాంతారావు, రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, దుండిగల్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ ఆంజనేయులు, జిల్లా నాయకులు కృా ఎష్ణారెడ్డి, సుమన్ రావు, కళ్యాణ్ చక్రవర్తి, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కృాఎష్ణ, నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, బిజెపి నాయకులు, వివిధ కాలనీల అధ్యక్షులు కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో త్రిముఖ పోరు

**మొదటిపేజీ తరువాయి...** ఉన్న ఎల్బీనగర్ నియోజకవర్గంపై ప్రధానమైన మూడు పార్టీలు ప్రత్యేక దృాఎష్టి సారించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి ఓటర్లు 2014లో టిడిపికి, 2019లో కాంగ్రెస్ కి పట్టం కట్టారు.

**గేట్లు తెరిచిన కాంగ్రెస్...** అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి సిట్టింగ్ స్థానాన్ని మరోమారు కైవసం చేసుకోవాలని పావులు కదువుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గేట్లను తెరిచి పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతుంది. ప్రధానంగా టిఆర్ఎస్ ఉనికి లేకుండా చేయాలని లక్ష్యంతో దాదాపు నాయకులు కార్యకర్తలను తమ ఖాతాలో వేసుకుంది.ప్రధానంగా ఎల్బీనగర్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో మూడు పార్టీలు సెటిలర్స్ పై ఫోకస్ పెట్టారు. అయితే ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి సిట్టింగ్ స్థానాన్ని మరోమారు కైవసం చేసుకోవాలని పావులు కదువుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గేట్లను తెరిచి పార్టీలోకి వచ్చే ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకుతుంది. ప్రధానంగా టిఆర్ఎస్ ఉనికి లేకుండా చేయాలని లక్ష్యంతో దాదావు నాయకులు కార్యకర్తలను తమ ఖాతాలో వేసుకుంది. ఎల్బీనగర్లో టిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అయినా కారు నుంచి దిగుతున్న కేడర్ను నిలువరించలేని పరిస్థితిలో ఉంది . కాంగ్రెస్ పార్టీ వినితంగా లోకల్ నాన్ లోకల్ అనే సెంటిమెంట్ ని ప్రజలకు తీసుకొచ్చింది. నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తికే పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ప్రచారం చేస్తూ ఓటర్లను ఆలోచింపజేస్తున్నారు.

**ఒక్కసారి కూడా గెలవని బి ఆర్ ఎస్...**ఒక్కసారి కూడా భోని కొట్టని బిఆర్ఎస్ ఈసారి ఎలాగైనా గెలవాలని తపనతో ప్రచారం ముమ్మరంగా సాగిస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికలోల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్లో ఉన్న ఏడు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అదే ధీమాతో పట్టు సాధించాలని లక్ష్యంతో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించుకోవాలని ఎమ్మెల్యేలు పార్టీ సైనికులకు దిశా నిర్దేశం కల్పించి ప్రచార సరళిలో వేగం పెంచారు.

**బీజేపీకి కలిసొచ్చేనా..?**

బీజేపీ కూడా ఎల్బీనగర్పై ఫోకస్ పెట్టింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని 11 డివిజన్లను కైవసం చేసుకుంది. ఆ సమయంలో వచ్చిన వరదలు, వరదసాయం, రిజిస్ట్రేషన్ల సమస్యలతో విసుగెత్తిన ప్రజలు జీహెచ్ఎంసీ ఎన్నికలలో అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారు. దీంతో అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది. ఈ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు షాక్ ఇవ్వబోతున్నామని బీజేపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.ఈ సారి ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కువ మెజార్టీ సాధించి మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్న ధీమాతో కమలం పార్టీ ఎల్బీనగర్ పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రతిపక్షంతో బిఆర్ఎస్ ఉన్న తరుణంలో బీజేపీకి కలిసొచ్చేనా..? లేదా.. అన్నది ఫలితాల తరువాతే తేలనుంది.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

**మొదటి పేజి తరువాయి :**ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ .జేరిపేటి జైపాల్ లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి,రాబోయే ఎన్నికల్లో లక్ష మెజార్టీ లక్ష్యంగా ప్రతి అడుగు ముందుకు సాగాలని,అన్నారు మీరే ఒక రంజిత్ రెడ్డి అనుకోని వచ్చే నెల రోజులు కష్టపడితే రాబోయే 5 ఏళ్ళు మీకు సేవ చేస్తూ ముందుకు సాగుతారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గత 5 ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ,అభివృఎదే ఎజెండాగా ముందుకు సాగుతున్న.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలువుకు కృాఎషి చేయాలని పిలువునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృఎద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృాఎతంగా ప్రచారం చేయాలని,ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకుపై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.ప్రజా పాలనే కాంగ్రెస్ పార్టీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చిత్తారమ్మ బోనాల జాతర

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ డి.పోచంపల్లిలోని శ్రీ చిత్తారమ్మ బోనాల జాతర సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు వెను గౌడ్, కొల మహేందర్ యాదవ్ గణేష్, లోకేష్, భాస్కర్, టీంకు, శ్రీశైలం యాదవ్, రవి, ఆలయ కమిటీ సభ్యులు విరేష్ యాదవ్, అంజయ్య యాదవ్, యాదయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# పద్మారావు గౌడ్ ప్రచారం ప్రారంభం



**మొదటి పేజి తరువాయి :**బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ బి.ఆర్.ఎస్ పార్టీ కి ఓటు వేసి పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్ల ను పద్మారావు గౌడ్ అభ్యర్థించారు. గతంలో అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా అయితే నాకు అండగా ఉన్నారో ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో అండగా ఉండాలని కార్యకర్తలకు పద్మారావు గౌడ్ పిలువునిచ్చారు.అటు ఓటర్ల నుండి పద్మారావు గౌడ్ కు ప్రజాదరణ తో పాటు అనూహ్య స్పందన వచ్చింది. గత పది సంవత్సరాలలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృఎద్ధి చేశానని పద్మారావు గౌడ్ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ , కంది శైలజ , లక్ష్మీ ప్రసన్న , రాసురి సునీత , యువజన విభాగం రాష్ట్ర నాయకులు రామేశ్వర్ గౌడ్ , కిరణ్ గౌడ్ , స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో సంత్ నిరంకారీ మిషన్ కూకట్‌పల్లిలో ప్రారంభం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంత్ నిరంకార్ మిషన్ ఒక ఆధ్యాత్మిక విచార ధార నిరంకార్మిషన్ బ్రహ్మ జ్ఞానం ద్వారా ఆత్మ కళ్యాణం చేస్తుందని ఇది సనాతనమైన ధర్మం అన్నారు. పరమాత్ముడు ఎంత అయితే నిత్య సనాతనుడు పరమాత్ముని జ్ఞానం కూడా అంతేనని సనాతనమైందన్నారు. నేడు సమయపు సద్గురు సువక్ష మహారాజ్ వారి కృాఎపతో బ్రహ్మజ్ఞానం ద్వారా పరమాత్ముని పరిచయం చేస్తున్నారన్నారు. సద్గురువు కృాఎపతో కూకట్ పల్లి శాఖలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని పరమ పూజ మోహిన అహుజా జోనలించార్జి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు షేఖ్ షాజహాన్, క్షత్రియ సంచాలకు రాకేష్ పాల్, కూకట్ పల్లి ప్రముఖ్ ప్రభాకర్ రెడ్డి, సేవాదళ్ ఇంచార్జ్ జంగయ్య, లక్ష్మీ సాయి మాధవి లతోపాటు ఇతర భక్తులు పాల్గొన్నారు.



కాప్రా ,మేజర్ న్యూస్...నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం రాజకీయ సీనియర్ నాయకులు వంశరాజ్ మల్లేష్ తో పాటు వారి అల్లుడు వంశరాజ్ శంకర్ , కుమారులు వంశరాజ్ రాజు, వంశరాజ్ రాజేష్ లు .మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరి కండువా కప్పుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి , జిల్లా జనరల్ సెక్రెటరీ తిరుమలరెడ్డి , జిల్లా కన్వీనర్ అమర మోహన్ రెడ్డి , అక్కల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పద్య సారస్వత పీఠం ఆధ్వర్యంలో క్రోధినామ ఉగాది వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : పద్య సారస్వత పీఠం, తెలంగాణ ఆధ్వర్యంలో క్రోధి ఉగాది వేడుకల్లో భాగంగా శతపద్య కవి సమ్మేళనం ఆదివారం రవీంద్రభారతిలో కన్నులపండువగా జరిగింది. పద్యాన్ని ఆత్మీయంగా అభిమానించే వారందరి కోసం, పద్యాన్ని నిరంతరం పరిరక్షిస్తున్న వారందరి కోసం, పద్యం సామాజిక చైతన్యం కోసమేనని పరితపించే వారి కోసం, పద్యసేద్యం చేస్తున్న కృాషీవలురను ఒక్క వేదికపై చేర్చడం కోసం, పద్యానికి పట్టాభిషేకం చేసి మనఃఫలకాలపై ప్రతిష్ఠించడం కోసం, శాశ్వత పద్య భాండాగారాన్ని నెలకొల్పడం కోసం ఏర్పడ్డదే పద్య సారస్వతపీఠం అని పీఠం అధ్యక్షుడు అవుసుల భాను ప్రకాష్ పేర్కొన్నారు. మొత్తం నూటా ఎనిమిది మంది పద్య కవులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృాష్ణమోహన్ పన్నెండు మంది కవులలతో కూడిన మొదటి ఆవృాఎతానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోగులపాటి కృాష్ణమోహన్ పద్యసారస్వత పీఠంపై సీసపద్యం వ్రాసి ఆలపించారు. అనంతరం అతిధుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా అష్టావధాని పీఠం అధ్యక్షుడు అవుసుల భాను ప్రకాష్ రచించిన శ్రీ రామాయణ భానువు పుస్తకాన్ని ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆకెళ్ళ రాఘవేంద్ర, ఈస్ట్ జోన్ డిసిపి రావుల గిరిధర్, సివిఎల్ నర్సింహారావు, ఆచార్య ఫణీంద్ర, శివారెడ్డి, మరుమాముల దత్తాత్రేయ శర్మ, రావికంటి శ్రీనివాస్, అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి ప్రభృాఎతులు పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు శ్రీరాముని గొప్పతనం గురించి వివరిస్తూ రాముని దేవునిగా కాకుండా ఒక ఆదర్శమూర్తిగా కొలవాలని సూచించారు. ఆయన మార్గాన్ని అనుసరించాలని అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. భావితరాలకు రామాయణ విశిష్టతను తెలియజేయడంతో పాటు పిల్లలు దానిని అనుసరించేలా ప్రతి ఒక్కరు ప్రత్యేక బాధ్యత చేపట్టాలని సూచించారు. అనంతరం అతిధుల చేతులమీదుగా శతాదిక కవులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి సుమారు వందకు పైగా కవులు పాల్గొని ఉగాది ప్రాశస్త్యాన్ని, రామాయణ ప్రాముఖ్యతపై పద్యాలు ఆలపించి సభికులను అలరించారు.

# డాక్టర్ కడియం కావ్యకు మద్దతు తెలిపిన బైండ్ల సంఘం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు మద్దతు తెలియజేస్తున్నట్లు బైండ్ల సంఘం రాష్ట్ర కమిటి ప్రకటించింది. హన్మకొండంలోని ఎమ్మెల్యే కడియం శ్రీ హరితో వారి నివాసంలో అన్ని రాజకీయ పార్టీల బైండ్ల సంఘం ప్రతినిధులు కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ ప్రకటించారు. . వరంగల్ పార్లమెంట్ పరిధిలో సుమారు 30 వేల పై చిలుకు ఓట్లు కడియం కావ్యకు మూకుమ్మడిగా వేయించి వారి గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా బైండ్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి తరతరాల నుండి పౌరోహిత్యం చేస్తు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి జీవిస్తున్న బైండ్ల సామాజిక వర్గాన్ని కించపరుస్తూ, ఉపకులాల అభివృద్ధిని జీర్ణించుకోలేక మంద కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తునామని వారు పేర్నొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాసరావు, ఇంద్రపల్లి వెంకటేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల గాలయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఇంద్రపల్లి సంజీవ, బీజపల్లి రవి, ఉప్పునూతుల నర్సింగ్‌రావు,



మారపాక సుధాకర్, జనగామ జిల్లా అధ్యక్షులు మారపాక మనోహర్, వనపర్తి జిల్లా అధ్యక్షులు కొడిగంటి రామ్ చందర్, నాయకులు బరుపట్ల శ్రీనివాస్, ఇంద్రపల్లి రాజేందర్, గంగుల శ్రీనివాస్, ఇంద్రపల్లి రమేష్, జిలుకర రంజిత్, కడియం సురేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, తమ స్వార్థం కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజల అభివృాఎద్ధి, సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాష్ణారావు పేర్కొన్నారు. సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే కృాష్ణారావు, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాష్ణారావు మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పరిచయం చేస్తూ గత 10 ఏళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎన్నో వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేసుకున్నామన్నారు. నేడు కేపిహెచ్బి డివిజన్ ఆదర్శ నియోజకవర్గంగా మారిందని ప్రతి గల్లీ గల్లీలో పార్కులు, సిసి రోడ్లు, ఇండోర్ స్టేడియంలు, ఫ్లైఓవర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించామంటే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ల సహాయ సహకారాలతో సాధ్యమైందని అన్నారు. ఇందుకు కృాఎతజ్ఞతగా మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఇంచార్జ్ భేతి సుభాష్ రెడ్డి, సంతోష్, ప్రభాకర్, వాసుదేవ్ రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తలసాని

సనత్‌నగర్, మేజర్‌న్యూస్: మోండా మార్కెట్ డివిజన్ బండిమెట్‌కు చెందిన పార్టీ నాయకుడు శ్రీనాథ్ ను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. శ్రీనాథ్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం బండిమెట్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఎలాంటి ఆందోళన చెందవద్దని, తాను ఉన్నానని శ్రీనాథ్‌కు, కుటుంబ సభ్యులకు తలసాని శ్రీనివాస్ యాదవ్ ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు నాగులు, రాములు, మహేష్, మహేష్ యాదవ్, గణేష్ టెంపుల్ చైర్మన్ సత్యనారాయణ, జయరాజ్, అమర్ తదితరులు ఉన్నారు.



## ఈనెల 17వ తేదీన నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్రకు భారీగా భక్తులు తరలి రావాలి

**-భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 17వ తేదిన నగరంలోని సీతారాంబాగ్ దేవాలయంనుంచి నిర్వహించే శ్రీరామ నవమి శోభయాత్రకు భారీగా భక్తులు అధికంగా తరలిరావాలని భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షులు డా. భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠిలు పిలుపునిచ్చారు. సోమవారం ఆఫ్జల్‌గంజ్ రాజధాని హోటల్‌లోగల బహేతి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీరామ నవమి శోభయాత్ర సీతారాంబాగ్ దేవాలయంనుంచి ప్రారంభం అవుతుందని, ఈ యాత్ర మంగళ్‌హాట్, పురానాపూల్, జుమ్మెరాత్‌బజార్, చుడిబజార్,బేగంబజార్ ఛత్రీ,సిద్దిఅంబర్‌బజార్,శంకర్‌షేర్ హోటల్, గౌలిగూడ చమన్ మీదుగా కోఠిలోని ఆంధ్రా బ్యాంకు చౌరస్తావద్దకు చేరుకుంటుందన్నారు. ఈ శోభయాత్రకు ముఖ్య అతిథులుగా స్వామి శ్రీచైతన్య ఆనంద మహరాజ్‌జీ తదితరులు పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. శోభయాత్రకు ఏలాంటి ఆటంకాలు కలుగకుండ బల్దియా,జలమండలి,పోలీస్,విద్యుత్,ఆర్.అండ్ బి. అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నట్లు,అధిక సంఖ్యలో పోలీసు బలగాలుకూడ రంగంలోకి దిగి యాత్ర బందోబస్తును పర్యవేక్షిస్తారన్నారు. భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 2010నుంచి ఈ యాత్ర సీతారాంబాగ్ దేవాలయంనుంచి బయలుదేరుతుందని,ప్రతి ఏటా మాదిరిగానే,ఈసారికూడ భారీ ఏత్తున భక్తులు శోభయాత్రకు తరలివస్తున్నట్లు, భక్తులకు తాగునీరు,అల్పాహారంను అందించేందుకు వివిధ స్వచ్ఛంధ సంస్థలు ముందుకువచ్చినట్లు వారు తెలిపారు. శ్రీరామ నవమి శోభయాత్రకు భారీగా భక్తులు తరలివచ్చి,యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు కరోడిమల్ నర్సింగ్ పురియా,ఎం. రామారాజు,మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంటం,మహేందర్ వ్యాస్,వై. బాబూ గురు,శ్రీరాం వ్యాస్,విమల్ డాలియాతోపాటు ప్రతినిధులు ఆశోక్ గాంధీ,నారాయణ్ సరదా,నట్‌రాజ్ నామ్‌ధారి,నర్సింహా,మనోజ్ జైస్వాల్,డా. మోహన్ గుప్తా,ఆశ్విన్,మురళి,విపిన్,రాకేష్ టి.,విజయానంద్,వినోద్ సింగ్,వినోద్,అడ్వకేట్ నవీన్,గజానంద్,గోవింద్,విజయ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లాకు నూతన కార్యవర్గం ఏర్పాటు - జి.ఎస్.కె.గంగాధర్



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లాకు నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. నూతనంగా ఏర్పాటు అయిన కార్యవర్గంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఐదోసారి వర్కల సత్యనారాయణ ఏన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రం సంఘం ప్రధాన కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,అసోసియేట్ ప్రెసిడెంట్ ఎల్. దాస్య నాయక్,కోశాధికారి కె. ధన్‌రాజ్‌ల చేతులమీదుగా వర్కల సత్యనారాయణ నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లాకు జరిగిన ఈ ఏన్నికలకు ,ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ సమక్షంలో జరిగింది. ఈ నూతన కార్యవర్గం మూడేళ్ళ వరకు కొనసాగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్ తెలిపారు. అనంతరం ఆయన హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం పేర్లను ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా వర్కల సత్యనారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ ఖలీల్ అలీ, కార్యదర్శిగా ఆర్. మహేందర్,ఉపాధ్యక్షురాలుగా ఎం.లక్ష్మిబాయి,ఏ.భాస్కర్, సంయుక్త కార్యదర్శిగా దాసరి వేంకటేష్, ఎం. గిరిజావతి,కోశాధికారిగా అహ్మద్ పాష,కార్య నిర్వాహక కార్యదర్శిగా డి. ఆశోక్,ప్రచార కార్యదర్శిగా ఎం. మల్లికార్జున్,కార్యాలయ కార్యదర్శిగా సర్దార్ మన్మోహన్ సింగ్,జిల్లా కార్యవర్గ సభ్యులుగా వి. రమేష్,సి.కె.మహేందర్,కె. యాదగిరి,ఆర్. విద్యానంద్,సిహెచ్. కృష్ణమూర్తి,కె. యాదగిరి,కె. కృష్ణ, బిశ్రవణ్‌లు ఏన్నికయినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రకటించారు. అనంతరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఐదోసారి ఏన్నికయిన వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ తనను ఐదోసారి జిల్లా అధ్యక్షులుగా ఏన్నుకున్నందుకు,జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖల నాల్గవ తరగతి ఉద్యోగులకు,రాష్ట్ర కార్యవర్గంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు

# తెలుగువారి ఐక్యతే మా లక్ష్యం

- శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం ప్రతినిధులు
- భవిష్యత్తు కార్యాచరణపై వ్యూహం
- రాజకీయాల్లో రాణించినప్పుడే పద్మశాలీలకు గుర్తింపు జక్కుల శ్రీశైలం



హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం ముంబై ఆధ్వర్యంలో పద్మశాలీలందరూ ప్రజా ఉపయో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తెలంగాణ నుండి ముంబై వెళ్ళిన పద్మశాలి సోదరులు శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం స్థాపించారు. ఈ సంఘం తరఫున ముంబైలో తెలుగువారిని ఏకం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తునే ప్రజాసేవా కార్యక్రమాలు చేస్తున్నారు. శ్రీ మార్కండేయ పద్మశాలి యువక సంఘం చైర్మన్ దేవరశెట్టి విలాస్, మేనేజింగ్ ట్రస్ట్ చిలుక గంగాధర్, ట్రస్ట్ గోరంట్ల భగవాన్ దాస్, గురుడు హరిదాస్, కటకం రాజకుమార్, మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు పూల రామలింగం, ఉపాధ్యక్షులు సంగిశెట్టి భాస్కర్, సంకు అశోక్, ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి గంగాధర్, జాయింట్ సెక్రెటరీలు రవ్వ శ్రీహరి, పూల మహేంద్ర, కోశాధికారి కోమటి వెంకటేశం, ఉప కోశాధికారిగా జక్కుల శ్రీశైలం, ఎడ్యుకేషన్ కల్చరల్ కమిటీ దోర్నాల రవీంద్ర, జ్ఞానపురం రవీంద్ర, గాజుల రవీందర్, వర్కింగ్ కమిటీ సీత గణేష్, నాగుల భరత్ లు కార్యవర్గంలో కొనసాగుతున్నారు. ఆదివారం ముంబైలో నేతన్నలు ఏకమై భవిష్యత్తు కార్యాచరణ కోసం వ్యూహ రచన కోసం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జక్కుల శ్రీశైలం మాట్లాడుతూ ముంబైలో స్థిరపడిన పద్మశాలీలందరమేకమై తెలుగువారందరినీ పద్మశాలీలతో మమేకం చేస్తూ భవిష్యత్తు రాజకీయాలపై మన వాటా ఏమిటనే విషయంపై సుదీర్ఘంగా చర్చించేందుకే ఆదివారం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజ్యాధికారం సాధించినప్పుడు ఏ కులానికైనా గుర్తింపు ఉంటుందని భవిష్యత్తులో జరిగా ఎన్నికల్లో స్థానిక సంస్థల నుండి మొదలుకొని ఎంపీ స్థాయి వరకు పోటీచేసి మనవాళ్లను గెలిపించుకోవడం ప్రధాన లక్ష్యమన్నారు.

## కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం ,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడి సాయి బాబా దేవాలయం ప్రాంగణములో అర్చకులకు ,సిబ్బందికి వసతి గృహ సముదాయం ,అన్నదాన ప్రసాద వితరణ కొరకు, స్టోర్ రూమ్ కొరకు నూతనంగా చేపట్టబోయే వసతి గృహ సముదాయం కోసం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేవాలయం ప్రాంగణంలో అర్చకుల కోసం సిబ్బంది కోసం వసతి గృహం నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని , అర్చకులకు, సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని, భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం , వసతి గృహం ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో కి తీసుకురావాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఆలయ అభివృద్ధి లో నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి, యాదయ్య, వెంగల్ రెడ్డి,వెంకట రామిరెడ్డి వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్ యాదవ్ , నాగభూషణం, వెంకట్ రావు, కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్, చిన్నోళ్ల శ్రీనివాస్ ,రాజేష్ చంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామారాతి కళ్యాణ మహోత్సవం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 – జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామారతి కళ్యాణ మహోత్సవం సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ స్వామివారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, కాలే గణేష్, దేవాలయ కమిటీ చైర్మన్ నార్లకంటి నాగేష్, పెద్ద కురుమ యాదయ్య, సెల్వోజి సత్తయ్య, టెంపర్ ప్రెసిడెంట్ నార్లకంటి చంద్రయ్య, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కురుమ సంఘం అధ్యక్షులు పాలకృ ష్ణ, ప్రధాన కార్యదర్శి కుంటి మల్లేష్, కురుమ సంఘం సభ్యులు ప్రతాప్, ఉలిపి మల్లేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## దీపా దాస్ మున్షీని కలిసిన ఖాద్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాలు ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు హస్మతుల్లా ఖాద్రి కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల తో పాటు మైనార్టీ నాయకులందరూ కాంగ్రెస్ఉ వైపే న్నారని ఈ సందర్భంగా దీపదాస్ మున్షీతో హస్మతుల్లా ఖాద్రీ వివరించారు. ఈ సందర్భంగా అస్మతుల్లా ఖాద్రీతో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి రాష్ట్రంలో అత్యధిక పార్లమెంటు స్థానాలు గెలుపొందే దిశగా కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



కాప్రా,మేజర్ న్యూస్.. ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ లో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు కరిమ్ కు మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి పరమేశ్వర రెడ్డి లు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి , పోచయ్య గౌడ్ , బలరెడ్డి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డాక్టర్ కడియం కావ్యకు మద్దతు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కు మద్దతు తెలియజేస్తున్నట్లు బైండ్ల సంఘం రాష్ట్ర కమిటీ ప్రకటించింది. అన్మకొండ లోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో వారి నివాసంలో అన్ని రాజకీయ పార్టీల బైండ్ల సంఘం ప్రతినిధులు కలిసి తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ ప్రకటించారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో సుమారు ముప్పై వేల పై చిలుకు ఓట్లు కడియం కావ్యకు మూకుమ్మడిగా వేయుంచి వారి గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. మాదిగ సామాజిక వర్గానికి తరతరాల నుండి పౌరోహిత్యం చేస్తూ స్నేహపూర్వంగా కలిసిమెలిసి జీవిస్తున్న బైండ్ల సామాజిక వర్గాన్ని కించపరుస్తూ, ఉపకులాల అభివృద్ధిని జీర్ణించుకోలేక మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస్ రావు, ఇంద్రపల్లి వెంకటేశం, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల గాలయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఇంద్రపల్లి సంజీవ, బీజ్ఞపల్లి రవి, ఉప్పునూతల నర్సింగ్ రావు, మారపాక సుధాకర్, జనగామ జిల్లా అధ్యక్షులు మారపాక మనోహర్, వనపర్తి జిల్లా అధ్యక్షులు కోడిగంటి రామ్ చందర్, నాయకులు బరుపట్ల శ్రీనివాస్, ఇంద్రపల్లి రాజేందర్, గంగుల శ్రీనివాస్, ఇంద్రపల్లి రమేష్, జీలుకర రంజిత్, కడియం సురేష్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశంకోసం, అభివృద్ధికోసం బీజేపీకి ఓటు వేయండి : కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: దేశంకోసం, అభివృద్ధికోసం బీజేపీకి ఓటు వేయాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్ తదితర డివిజన్లలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్స్‌కు, రోడ్‌షోకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా వెంగళరావునగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాలనీవాసుల ఆత్మీయ సమ్మేళనంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ క్షేమంకోసం, దేశ అభివృద్ధికోసం, మోడీకోసం మనమంతా బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ముఖ్యంగా పోలింగ్ రోజైన మే 13న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. తాను గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎన్నో బాధ్యతలను అంకితభావంతో నిర్వహించానని, ముఖ్యంగా వేలాదిమంది మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కీముల ద్వారా ఉపాధి కల్పనకు కృషిచేశానన్నారు. అదేవిధంగా కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసిన సమయంలో ప్రధానమంత్రి తనకు అప్పగించిన కీలక బాధ్యతలను ఎంతో శ్రద్ధగా, విజయవంతంగా చేపట్టానన్నారు. వీటితోపాటు తెలంగాణలో రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు విశేషంగా పాటుపడ్డానని, రాబోయే రోజుల్లో ప్రజలు ఆశీర్వదించి మళ్లీ గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుక ప్రణాళికలు రూపొందించామన్నారు. వీటిలో సికింద్రాబాద్, చర్లపల్లి, కాచిగూడ, నాంపల్లి తదితర రైల్వే స్టేషన్లకు వందల కోట్ల రూపాయల భారీ నిధులను మంజూరు చేయించే బాధ్యతను తీసుకుంటానన్నారు. కాగా దేశం అభివృద్ధి పథంలో పయనించడానికి ప్రధాని మోడీయే కారణమని, ఆయనను మళ్లీ ప్రధానిని చేసి దేశ సర్వతోముఖాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం కాలనీ అసోసియేషన్ వారు రెండు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. వీటిలో ఒకటి అయ్యప్ప గ్రౌండ్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీపర్పస్ కమ్యూనిటీహాలు నిర్వహణ బాధ్యతలను కాలనీ అసోసియేషన్‌కు అప్పగించేలా చూడాలని, అదేవిధంగా కాలనీలో నిరుపయోగంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకును తొలగించి ఆ స్థలాన్ని కాలనీ అసోసియేషన్‌కు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతంరావు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి లంకాల దీపక్‌రెడ్డి, ఎన్నికల ఇంచార్జి శ్రీవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు కిలారి మనోహర్, కుంబాల గంగరాజు, అట్లూరి రామకృష్ణ, బాల క్రిష్ణమోహన్‌రావు, డివిజన్ అధ్యక్షులు నందికాశి విజయ్‌కుమార్, అల్లం ఈశ్వర్, కిలారి హరిబాబు, మందుగుల మురళి, జబ్బార్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు, నాయకులు ధనుంజయ్‌రెడ్డి, ఎన్.అర్జున్, పూదోట శౌరిరాజు, మాజీ అధ్యకులు రాజశేఖర్‌గుప్తా, రామకోటయ్య, సంజీవరావు, రాజశేఖర్, సునీత, నటరాజ్, రవికుమార్, ప్రసాద్, పంపాపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా బిజెపి వెంటే : కొండా సంగీత రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజలు భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ వెంటే ఉన్నారన్నారు కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఆమె హఫీజ్ పెట్ లోని మై హోమ్ జూవెల్ కల్కి హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ లో తన భర్త బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరఫున ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ నిబద్ధతతో దేశ అభివృాఎద్ధికి కృాఎషి చేసిన నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆమె చెప్పారు. గత పది ఏళ్లలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కాలేదని బిజెపి అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కృాఎషి చేస్తారని ఆమె చెప్పారు. మే 13న ప్రజల వద్ద అధిక సంఖ్యలో పోలింగ్ లో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో టిఆర్ఎస్ మహిళా సంగ్రామం

- కాంగ్రెస్‌కు ఓట్ల డిగే హక్కు లేదు
- మల్కాజ్‌గిరి ఎంపీ స్థానం బీఆర్ఎస్‌దే
- బిఆర్ఎస్ మహిళ కార్యకర్తల సమావేశంలో తీర్మానం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భారాస పార్టీ ఎల్.బి.నగర్ నియోజకవర్గ మహిళల ఆత్మీయ సమావేశం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ కమల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళ కార్యకర్తల సమావేశం ఏం.ఈ.రెడ్డి.గార్డెన్స్ నందు నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమంతా కలిసికట్టుగా పనిచేసిన రాగిడి లక్ష్మారెడ్డి ని గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9 నాడు 2 లక్షల రుణం తెచ్చుకోమన్నాడు.మరి ఇప్పటికి 4 నెలలు గడిచిన 2 లక్షల రుణమాఫీ లేదనీ ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసి ఓటు అడుగు-మా ఆడబిడ్డలకు రూ.2500 ఇస్తా అన్నావ్-ఇచ్చినంకనే ఓటు అడుగు.ముసల్లోళ్లకు నాలుగు వేలు ఇస్తా అన్నావ్-4 వేలు ఇచ్చినంకనే మాట్లాడు.రైతులకు రైతు భరోసా ఇస్తా అన్నావ్-ఇచ్చినంకనే ఓటు అడుగమని సభాముఖంగా కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. ఎన్నికల ముందు టిఆర్ఎస్ చెప్పినట్టుగానే కాంగ్రెస్ రాగానే మళ్లీ కరెంట్ కోతలు మొదలైనయ్.నీళ్ల కష్టాలు మొదలైనయ్.గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు.ఇప్పుడు ప్రజలు పడుతున్న కష్టాలు గాలికొదిలేయడం జరిగింది అని అన్నారు.మోడీ వచ్చిన తర్వాత అన్ని ధరలు ప్రియం చేసిండు.మోడీ ప్రియమైన ప్రధాని కాదు.పిరమైన ప్రధాని.4 వందల సిలిండర్ ను 12 వందల రూపాయలు చేసిండు.కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సీనియర్ మహిళలు,నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాళ్లు,పలు డివిజన్ల కమిటీ మహిళా సభ్యులు,మహిళా కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# మనిషిలో మానసిక ప్రవర్తనలో మార్పు తెచ్చేవి ఆలయాలు : ఆగం రాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మనిషిలో మానసిక ప్రవర్తనలో మార్పు తెచ్చేవి ఆలయాలని, దేవుడి సన్నిధి ప్రతీ చోటా ఉండాలని ఆలయాల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆగం రాజు పేర్కొన్నారు. సోమవారం బాచుపల్లిలోని కౌసల్య కాలనీ ఆగం రాజు పర్యవేక్షణలో శ్రీ వేంకట శివ రామలయంలో జరిగిన విగ్రహ ప్రాణ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవానికి మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, ఫణి, పంగ శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి, సత్య ప్రసాద్, రాంప్రసాద్, మౌలేశ్వరరావు, నరసింహ యాదవ్, మామిళ్ళపల్లి శ్రీను, ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కౌసల్య కాలనీ సుఖీ 9 కమ్యూనిటీ సభ్యులు, 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2, సాయినాథ్ నగర్ కాలనీ సభ్యులు సోమవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఆర్గానిక్ వైపు పరుగులు తీస్తున్నారు : సినీ నటి హిమజ



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ప్రస్తుత సమాజంలో తినే ఆహారం విషయంలో ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ముఖ్యంగా ఆర్గానిక్ ఆహార పదార్థాల వినియోగం పెరిగిందని ఇది చాలా మంచి పరిణామమని సినీ నటి హిమజ అన్నారు. ప్రకృాఎతి సంస్థ తొలి వార్షికోత్సవ వేడుకలు ఎస్ఆర్‌నగగర్‌లో వైభభవంగా జరగగా ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై సంస్థ వెబ్‌సైట్‌తో పాటు మొబైల్‌యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిమజ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులతో పాటు తినే ఆహార పదార్థాలు, పండ్లలో విపరీతమైన క్రిమిసంహారక మందులు వాడటం వల్ల ఆరోగ్యాలు పాడుతున్నాయని ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఉత్పత్తులు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ప్రకృాఎతి సంస్థ సీఈవో రాం ప్రసాద్ మాట్లాడుతూ తమ రిటైల్ స్టోర్లు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలలో కూడా ఉన్నాయని ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగించే వినియోగదారులతో పాటు వాటిని విక్రయించే రైతులకు, డీలర్లకు ఉపయోగపడే విధంగా మొబైల్ అప్లికేషన్‌ను రూపొందించామని అన్నారు. మరో ఏడాదిలో 100కి పైగా విలేజ్ మార్టలను తెరవబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జబర్దస్త్ నటులు దొరబాబు, రైజింగ్ రాజు, శాంతిస్వరూప్‌లు సాంస్కృాఎతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు జాఫర్, సాదిక్ షేక్, మనుగోలు సురేష్, శ్రీనాథ్‌రెడ్డి, అముశ్రీ, నర్మద, సుబ్బారావు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక విధానాలను నాశనం చేయడమే బిజెపి అజెండా

● మోడీ చేస్తున్న భావోద్వేగ మత రాజకీయాలను ఓడిద్దాం ● మేమిద్దరం మాకు ఇద్దరు విధానాలతో దేశ వనరులను మోడీ దోచిపెడుతున్నారు ● సాంస్కృతిక, సామాజిక విశ్లేషకురాలు దేవి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మోడీ చేస్తున్న భావోద్వేగ మత రాజకీయాలను ఓడిద్దామని, దేశ సమర్ధత, ఆర్థిక విధానాలను నాశనం చేయడమే బీజేపీ అజెండా అని సాంస్కృతిక, సామాజిక విశ్లేషకురాలు దేవి అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ లో భాగంగా మొదటి రోజు జరిగిన సదస్సులో భావోద్వేగ మత రాజకీయాలు అనే అంశంపై ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు, సాంస్కృతిక ప్రముఖులు దేవి ప్రధాన వక్తగా హాజరై, ప్రసంగించారు. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర కన్వెన్షన్ కు స్వాగత ఉపన్యాసం చేయగా, రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు, సాంస్కృతిక ప్రముఖులు దేవి మాట్లాడుతూ... దేశ ప్రధాని మోదీ, దేశ హోంమంత్రి అమిత్ షా లతో అంబానీ, అదానీ లు మేమిద్దరం, మాకు ఇద్దరు అంటూ దేశ వనరులను యథేచ్ఛగా దోచుకుంటున్నారని అన్నారు. ఈ దుర్మార్గపు చర్యలను దేశ ప్రజలు తిప్పికొట్టాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే ప్రచార అస్త్రాలుగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మతోన్మాద బీజేపీ ని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. దేశ పరిపాలనలో మోడీ అంబానీ, అదానీ ల విధానాలనే అనుసరిస్తున్నాడని వారు ధ్వజమెత్తారు.56 ఇంచుల ఛాతీ తో దేశాన్ని రక్షిస్తున్నానని,అభివృద్ధి చేస్తున్నానని మోడీ ప్రగల్భాలు పలుకుతున్నారని, మోడీ నిజంగా దేశాన్ని అభివృద్ధి చేస్తే ఇప్పటికే దేశంలో అర్ధాకలితో ప్రజలు ఎందుకు అలమటిస్తున్నారో మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. హిందూత్వానికి యజమానులు బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ కాదని... దేశ ప్రజలే యజమానులని ఉద్ఘాటించారు. మోడీ చర్యలన్నీ పురుషాధిక్యతకు అద్దం పడుతాయని, అందుకే అయోధ్యలో కేవలం సీతా దేవి లేని రాముడు విగ్రహాన్ని మాత్రమే ఏర్పాటు చేశారని విమర్శించారు. భౌతిక వాదులైన కమ్యూనిస్టు లు నిరంతరం ప్రజలకు అవసరమైన విధానాలపై పోరాటాలు చేస్తారని, అటువంటి భౌతిక వాదులపై దేశ వ్యాప్తంగా ఆర్ ఎస్ ఎస్ దాడులు చేయడాన్ని దేశ ప్రజాస్వామిక వాదులంతా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అయోధ్య లో రామ మందిర అంశం ద్వారా మరో మారు గెలవాలనే మోదీ పన్నాగాలు, ఓట్లు వస్తాయనే ఆశలు కనుమరుగయ్యాయని అందుకే ఇప్పుడు దేశంలో ఉన్న ప్రజాస్వామిక వాదులపై ఈడీ, సీబీఐ ద్వారా అరెస్ట్ లు చేసి గెలవాలనే నీచ రాజకీయాలకు తెరలేపుతున్నారని వారు ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన10సంవత్సరాల కాలంలోనే హిందువులు ప్రమాదంలో పడ్డారని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా భౌతిక వాదులు, జర్నలిస్టులు, ప్రశ్నించే గొంతుకులపై అధికారాన్ని, అణచివేతను ప్రయోగిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యం పై దాడులుగా అభివర్ణించాలన్నారు.దేశంలో అవినీతిని అంతం చేస్తానని చెబుతున్న మోడీ, ప్రస్తుతం మోడీ పాల్గొంటున్న అన్ని ప్రచార సభల్లో వేదికలపై పాల్గొంటున్న మెజారిటీ నేతలంతా అవినీతిపరులు కాదా,వారంతా బీజేపీ నేతలేగా అని వారు ప్రశ్నించారు. మోడీ గతాన్ని కీర్తించడం, భవిష్యత్ ను గొప్పగా అభివర్ణిస్తున్నారని, మరి వర్తమానం గురించి ఎందుకు చెప్పడం లేదో దేశ ప్రజలు గమనించాలని, వారు విమర్శించారు. దేశ వ్యాప్తంగా 45శాతం గ్రాడ్యుయేట్ లు నిరుద్యోగులుగా ఉన్నారని అన్నారు. ఎలెక్టోరల్ బాండ్లు అవినీతి బాండ్లని, దాదా వసూళ్ల బాండ్లని వారు అన్నారు. అందుకే దేశంలో ప్రస్తుతం భావోద్వేగ పూరిత మత రాజకీయాలు నడుస్తున్నాయని, దీనిని పౌరులంతా తిప్పి కొట్టాలని మతతత్వ రాజకీయాలకు దేశంలో చోటు లేదని ,సర్వ మత సమ్మేళనమే భారతదేశమని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్, యుగంధర్, శ్రీమాన్...రాష్ట్ర సమితి సభ్యులు స్వప్న,పోలోజు లక్ష్మణ్, షేక్ మహమూద్,మొగిలి లక్ష్మణ్, ఎల్లంకి మహేష్, చిలకరాజు శ్రీను, మార్కపూరి సూర్య, మానస్ కుమార్,నాయీమ్, చిరంజీవి, రాజేష్, మజీద్,అనిల్, కళ్యాణ్, సుశాంత్, వెంకన్న, శోభన్, రమేష్, తాళ్లపల్లి సురేందర్, శేఖర్, రాధ, రవి కుమార్, కిషన్, ఆంజనేయులు లతో పాటు 70మంది జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేద్దాం

● ఈటల రాజేందర్‌ను గెలిపిద్దాం

● నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేద్దాం

● బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను గెలిపించుకోవాలని తద్వారా ప్రధాని మోడీని మరోసారి ప్రధాన మంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి తెలిపారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వనస్థలిపురం డివిజన్ హిల్ కాలనీలోని పోలింగ్ బూత్ నెంబర 300 లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో అనేక మందికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారన్నారు. 5 దశాబ్దాలుగా అభివృద్ధిని పట్టించుకోని పాలకులు ప్రజలను దోచుకున్నారన్నారు. కేవలం దశాద్ద కాలంలోనే ప్రధాని నరేంద్ర మోఢీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పని చేస్తు ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసే విధంగా చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధి ఈటెల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కాలనీ వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బద్దం రాంరెడ్డి, సామ మహేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, వెంకట్‌రెడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న పోరాటయోధుడు కల్మేకొలను శ్రీనివాస రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేసిన అపార అనుభవం ఉన్న, అనేక ఉన్నత హోదాలలో పని చేసి వాటికే గౌరవం తెచ్చిన ప్రజా పక్షంసంపాదకులు, ఐజేయు అధ్యక్షులు, కల్మేకొలన్ శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి వరించడం గర్వకారణమని సీనియర్ జర్నలిస్టు, తెలుగు భాషోద్యమ వెత్త, ఆధ్యాత్మిక అధ్యయనవేత్త, ప్రజాహితం సైకిల్ యాత్రికుడు, పర్యావరణ వేత్త, జ్ఞాన బిక్ష పాత్రతో జీవిస్తున్నా, ఇల్లువాకిలి లేని స్వామి పొన్నాల గౌరీశంకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా కె. శ్రీనివాస్ రెడ్డి గారు నియమితులైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్న అలుపెరుగని పోరాట యోదుడు శ్రీనివాస్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు నిర్వహించాలని ఆకాంక్ష ించారు. జర్నలిస్టుల ప్రోత్సాహంతో గతంలో తెలుగు భాషకు ప్రాచీన హోదాను సైకిల్ యాత్ర ద్వారా సాధించి పెట్టడం జరిగిందని చెప్పారు. మరల తెలుగు భాషను పరిపాలన భాషగా అమలు చేయాలని కోరుతూ, ప్రజా పాలన ప్రభుత్వ సి ఎం రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తు తెలంగాణ రాష్ట్రం లో సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని వివరించారు. తెలంగాణ తెలుగు మహాసభలను సీఎం రేవంత్ రెడ్డి నిర్వహంచాలని స్వామి పొన్నాల గౌరీశంకర్ కోరారు.

# శ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కె.యం. ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, బీరప్ప నగర్ లో శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో శ్రీ బీరప్ప స్వామి ఆలయ కమిటీ వారు నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణ మహోత్సవానికి, ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కుత్బుల్లాపూర్ గ్రామ కురుమ సంఘం వారు ఐకమత్యంతో ఉంటూ, అందరూ కలిసిమెలిసి బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవాన్ని, తదితర పూజ కార్యక్రమాలను నిరాటకంగా నిర్వహించినందుకు, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నార్ల కంటి నాగేష్, అధ్యక్షులు నార్ల కంటి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి చెవ్వ మహేందర్, పెద్ద కురుమ గొరిగే యాదయ్య, సెల్వోజి గొరిగే సత్తయ్య, మాజీ కార్పొరేటర్ పాలలకృష్ణ, ఉల్పీ సత్తయ్య, ఉల్పీమల్లేష్, నార్ల కంటి పెంటయ్య, గొరిగి నరసింహ, గొరిగే బాలరాజ్, చెవ్వా



నాగేందర్, ఉల్పి వెంకటేష్,నార్ల కంటి కృష్ణ, నార్ల కంటి విష్ణు, నార్ల కంటి బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ రాకెట్‌ను ఛేదించిన శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆన్ లైన్ బెట్టింగ్ స్థావరాలపై సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేపట్టారు. శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్ లో భారీగా నగదు, అధునాతన పరికరాలు గుర్తించి సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో దాడి చేసి ఘటనా స్థలంలో 15 మందిని గుర్తించి అదువులోకి తీసుకున్నారు. వారివద్ద ఉన్న రూ. 2 కోట్ల 41 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బెట్టింగ్ డబ్బులు మొత్తం 57 బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ అవుతున్నట్టుగా గుర్తించారు. అకౌంట్లలో రూ. 2 కోట్లు ఉన్నట్లు గుర్తించి డబ్బు విత్ డ్రా కానివ్వకుండా ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. మొత్తం రూ. 3.29 కోట్ల రూపాయల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏ1గా నరసరావుపేటకు చెందిన






రామాంజనేయులని తెలిపారు. బెట్టింగ్ నిర్వహణ కోసం అధునాతన పరికరాలు ఉపయోగించినట్టు గుర్తించామని తెలిపారు. ., ., ., ద్వారా నెల రోజుల్లో రూ.1.50 కోట్లు పెట్టుబడి పెట్టారని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ మొత్తం ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని చెప్పారు. వారి వెనక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

# శ్రీ మహంకాళి తల్లి దేవాలయంలో రూప ప్రత్యేక పూజలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; యూసఫ్ గూడ డివిజన్ వెంకటగిరి లో ప్రారంభోత్సవ, రాజమ్మ నిలయం వద్ద ఏర్పారు చేసిన శ్రీ మహంకాళి తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ హైదరాబాద్ జిల్లా ఓబీసీ కార్యదర్శి బి. రూప, టీ.దయానంద్, సి. ఉమా శంకర్ తదితరులు హాజరయ్యారు.

## స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనులను అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ మారుతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మారుతి నగర్ కాలనీ వరద నీటి నివారణ కొరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనుల లో భాగంగా మారుతి నగర్ రోడ్డు నెంబర్ 1 స్ట్రీట్ 13 నందు వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు ఇండ్లలోకి ప్రవేశించడం జరుగుతుంది. నివారణకు 2 ఫీట్ స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం పనులు దాదాపు 300 మీటర్ల వరకు పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు.

మారుతి నగర్ కాలనీ శివ రెడ్డి రెసిడెన్సి నుండి మారుతి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 14 మీదుగా రాజిరెడ్డి నగర్ కాలనీ కాకతీయ స్కూల్ వరకు బాక్స్ డ్రైన్స్ పనులు సకాలంలో పూర్తి అయితే వరదముంపు నుండి పూర్తి విముక్తి లభిస్తుంది అని తెలిపారు .దానికి కాలనీవాసులు అధికారులకు తమ సహాయ,సహకారాలు అందించి అభివృద్ధిలో మీ యొక్క తోడ్పాటు అందివ్వాలని కోరారు.

మారుతి నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 1 స్ట్రీట్ 13 నందు కొన్ని ఇళ్ళ వారికి వాటర్ కనెక్షన్ దూరం నుండి ఉండటంతో నీటి సరఫరా సక్రమంగా జరుగడం లేదని కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకురావడంతో నేడు ఉదయం వాటర్ వర్క్స్ మేనేజర్ కి సమస్యను వివరించారు. వీలైనంత త్వరగా సరిపడ నూతన పైపు లైన్ ఎస్టిమేషన్ వేయించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

చంపాపేట్ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతున్నది డివిజన్ సమస్యల పై స్పష్టమైన అవగాహన ఉందని సమస్యలను అధిగమించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని తెలియజేశారు, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, వాటర్ వర్క్స్ మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు కాలనీ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి, కాలనీ సభ్యులు ఆనంద్, రాజు, రవీందర్, పతాంజలి శ్రీనివాస్, కోటేశ్వరరావు, సుజీవన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్, దోబ శ్రీనివాస్, వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భావవ్యక్తీకరణ పైనే విజయం ఆధారపడి ఉంటుంది

### జర్నలిజంపై హిందూ బిజినెస్ లైన్ పూర్వ అసోసియేట్ ఎడిటర్ సోమశేఖర్ వ్యాఖ్య





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: జర్నలిజంలో విజయం సాధించాలంటే భావవ్యక్తీకరణ, ప్రేక్షకుల ను కట్టిపడేసే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని హిందూ బిజినెస్ లైన్ పూర్వ అసోసియేట్ ఎడిటర్,బ్యూరో చీఫ్ సోమశేఖర్ ములుగు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎహెచ్ఎస్) లోని మీడియా స్టడీస్ అండ్ విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం 'జర్నలిజంలో మార్గదర్శనం భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజా ప్రయోజనాలు అనే అంశంపై సోమవారం అతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. జర్నలిజం ఐదు దశల గురించి (1950-90 ప్రతికలు, రేడియో: ఆర్థిక సంస్కరణ నేపథ్యంలో 1991 నుంచి ఫెనాన్షియల్ న్యూస్ పేపర్ల ఆగమనం: గూగుల్ స్వా ఎద్ధితో 2000 నుంచి డిజిటల్ మీడియా: 2010-20 సోషల్ మీడియా నిబ్బా ఎంభణ: ఇక కొనిడ్ నేపథ్యం, కృత్రిమ మేథల సాయంతో వర్తమాన పాత్రికేయం), సాంకేతిక పురోగతితో పరిశ్రమ, పాత్రికేయం ఎలా రూపాంతరం చెందాయో సోమశేఖర్ వివరించారు. ప్రారంభ దశంలో సంప్రదాయ వార్తాపత్రికలు, రేడియో నుంచి ఇటీవలి డిజిటల్ మీడియా, సామాజిక వేదికల అనిర్భావం వరకు, మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిజం నిరంతరం అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిజంలో మంచి రచన, మాట్లాడే నైపుణ్యాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన సోమశేఖర్, కంటెంట్ రెటింగ్, ఫ్రీలాన్స్ అవకాశాలను అన్వేషించాలని ఔత్సాహిక పాత్రికేయులను ప్రోత్సహించారు. యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల పెరుగుదలను ప్రస్తావిస్తూ, ఇక్కడ ఆయా వ్యక్తులు తను ప్రతిభను ప్రదర్శించవచ్చని, తాము అనుకున్నది ఎటువంటి పరిమితులు లేదా నిబంధనల చట్రం వంటివి లేకుండా చెప్పొచ్చని, సొంత ప్రేక్షకులు, వీక్షకులను పొందవచ్చని చెప్పారు. వర్ధమాన జర్నలిస్టులు తమ నైపుణ్యం ఆధారంగా మీడియాను ఎంచుకోవాలని, మంచి కథనం, దానిని ఆకట్టుకునేలా చెప్పగలిగే సామర్థ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలని సోమశేఖర్ సూచించారు. తొలుత, జీఎహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని స్వాగతించారు, మీడియా స్టడీస్ అండ్ విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గడగమ్మ బాలకృష్ణ సోమశేఖర్ ను సత్కరించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గామన్ పాలెం వందన సమర్పణ చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను అడిగి, నివృత్తి చేసుకున్నారు.

## కెఎన్ఆర్ కాలనీ నూతన అధ్యక్షులుగా బాచెట్టి వీరేష్

**- ప్రధాన కార్యదర్శిగా చిలువూరి రాము - గౌరవ అధ్యక్షులుగా నంగురూరి అశోక్ కుమార్ గుప్త**



జవహర్ నగర్, మేజర్ న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని కెఎన్ఆర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. కాలనీ నూతన అధ్యక్షులుగా బాచెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శిగా చిలువూరి రాము, కోశాధికారిగా కూటికంటి వేంకటేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల శంకర్, గౌరవ అధ్యక్షులుగా నంగురూరి అశోక్ కుమార్ గుప్త, ఉపాధ్యక్షులుగా మోహన్, శ్రీనువాస్, సంయుక్త కార్యదర్శులుగా గోపాల్, చంద్రమౌళి, శేఖర్, భిష్మాచారి, సాయియాదవ్, ముఖ్య సలహదారులుగా రాములు, గోవర్ధన్, రాజారాం, రాజుగౌడ్, సభ్యులుగా నర్సింహ, రాముడు, బాపిరెడ్డి, అబ్దుల్లా, శేఖర్, సాయిగౌడ్, వేణుగోపాల్, భిష్మాచారి, యాదగిరి చారి, రమేష్, సంతోష్, మురళి, రామచంద్రయ్యలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులుగా బాచెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శిగా చిలువూరి రాము, కోశాధికారిగా కూటికంటి వేంకటేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ... కెఎన్ఆర్ కాలనిలోని ప్రతి వాడలో సమస్యలు లేకుండా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యలు ఎమి ఉన్నా కమిటి దృష్టికి తీసుకరావాలని విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా దేవత ప్రతిష్ఠా, మహకుంభాభిషేక మహొత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ సీతారా మాం జనేయ, శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర శ్రీ శివపంచాయతన శ్రీ లలితా పరమేశ్వరి నవగ్రహ ప్రతిష్టా, శ్రీ వెంకట శివ రామాలయ ప్రతిష్టా, మహకుంభాభిషేక మహోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవ వేడుకలకు కత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ముఖ్య అతిధులుగా విచ్చేసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కౌసల్య కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మెన్ ఆగం రాజు ముదిరాజ్,కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించి, ఆలయ మెమోంటోలను అందించడం జరిగింది. ఈ వేడుకలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సంబశివా రెడ్డి, శ్రీకర్ గుప్త, నాయకులు దశరథ్, స్వామి, యువ నాయకులు, మహిళా నాయకులు, కౌసల్య కాలనీ వాసులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దైవచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద సూచించారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని కౌసల్య కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర శ్రీ శివ పంచాయతన శ్రీ లలిత పరమేశ్వరి నవగ్రహ ప్రతిష్టాపన మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరడమే కాకుండా చేపట్టిన ప్రతి పనిలో కార్య సిద్ధి జరుగుతుందన్నారు. అనంతరం నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ. వివేకానందని కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ ఆగం రాజు, వారి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, దశరథ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్, అభిషేక్ రెడ్డి నాయకులు సాంబశివ రెడ్డి, రవీందర్ రెడ్డి, కమ్మెట కృష్ణ, చందర్, సురేష్, నరేష్, మహిళా అధ్యక్షురాలు సుజాత, రేవతి పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ :స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని, ప్రజలు ఎలాంటి సమస్యలనైనా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అదే విదంగా వివిధ శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం 33వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాని, దేవినేని ప్రసాద్, భిక్షపతి ముదిరాజు, సంతోష్ రావు, కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాము, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం మనిషికి నైతిక శక్తిని ఇచ్చే సాధనం



పట్నం సునీత మహేందర్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆలయం మనిషికి నైతిక శక్తిని ఇచ్చే సాధనమని, ఆలయాల విలువలను గుర్తించి, వాటిని రక్షించుకోవడం మనందరి బాధ్యత అని, ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కౌసల్య కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, ఆలయ కమిటీ ఛైర్మెన్ ఆగం రాజు ముదిరాజ్, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ, శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర శ్రీ శివపంచాయతన శ్రీ లలితా పరమేశ్వరి నవగ్రహ ప్రతిష్టా,శ్రీ వెంకట శివ రామాలయ ప్రతిష్టా, మహకుంభాభిషేక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ మహోత్సవాలకు మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బండ్రు శోభారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక వూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దైవ భక్తితోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కౌసల్య కాలనీలో ఇంతటి ఆలయ నిర్మాణానికి కృూషి చేసిన ఆగం రాజు, ఆగం పాండులకు వెంకట శివ రామాలయ ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించి, ఆలయ మెమోంటో లను అందించడం జరిగింది. ఈ వేడుకలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కౌసల్య కాలనీ వాసులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర

# ఎంతో కీలకమైనది

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరుగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని,హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మలక్‌పేట్,కార్వాన్,గోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్ ఏ.ఆర్.ఓ.లు,సెక్టారు అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని, ప్రతి సెక్టోరల్ అధికారి తమకు కేటాయించిన 10-12 పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లోగల వసతులపై సాయంత్రంకల్లా నిర్దిష్టమైన నివేదికను సమర్పించాలని సెక్టోరల్ అధికారులకు సూచించారు. పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజు సమర్పించే నివేదికలను మేజిస్టీరియల్ పవర్స్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మాక్ పోల్ విషయంలో జాగ్రత్త వహించాలని,మాక్ పోల్‌కు సంబంధించిన షీట్స్‌ను బాక్స్‌లో నుండి తీసివేసేలా చూడాలని, కంట్రోల్ యూనిట్‌ను సీల్ చేయాలని,పనిచేయని బియుసియు,వి.వి.ప్యాడ్స్ వాటి స్థానంలో వెంటనే రీ ప్లేస్ చేయాలన్నారు. అధికారులందరు సమన్వయంగా పనిచేసి,. ఎన్నికలు ప్రశాంతంగా,సజావుగా జరిగేలా అధికారులందరు పనిచేసి,ఎన్నిల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,ఏ. ఆర్.ఓ.లు సెక్టోరల్ అధికారులు,ఏలక్షన్ సూపరింటెండెంట్ జహూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృాఎద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృాఎష్ణ నగర్ కు చెందిన శివ రాత్రి రవికుమార్, శివరాత్రి భారతమ్మ, స్వామి వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాషి పాక యాదగిరి ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు.

# టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్‌కి మాతృవియోగం

- సంతాపం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి
- నివాళులర్పించిన మంత్రులు ఇతర ప్రముఖులు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మాతృాఎమూర్తి యాష్కి అనసూయ (85) సోమవారం ఉదయం పరమపదించారు. సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లోని మధుయాష్కి గౌడ్ ఇంట్లో ఎలాంటి కదలికలు లేని స్థితిలో ఉన్న ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృాఎతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కొన్ని రోజులుగా ఆమె వృాఎద్ధాప్య సమస్యలతో కూడిన అస్వస్థతో బాధపడుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు బంజారాహిల్స్ లోని ఇంట్లోనే ఆమె పార్థివదేహాన్ని ఉంచారు. జాతీయ నేతగా ఎదిగేందుకు చిన్నప్పటి నుంచి తనకు నేర్పిన క్రమశిక్షణ, ఉన్నత చదువులు చదివేందుకు అందించిన ప్రోత్సాహాన్ని మధు యాష్కి గౌడ్ గుర్తు చేసుకుని కంటతడి పెట్టుకున్నారు.

**ప్రముఖుల నివాళి...** ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, గిరిజన శాఖ మంత్రివర్యులు సీతక్క, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ మంత్రి రాజేశం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మందుల సామేలు , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, , కార్పొరేషన్ల చైర్మన్లు మల్ రెడ్డి రామ్ రెడ్డి, నూతి శ్రీకాంత్ గౌడ్, ఫహీం, గీత కార్మిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ లతో పాటు



మధుయాష్కి గౌడ్ స్నేహితులు, అభిమానులు తదితరులు వచ్చి అనసూయమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మధుయాష్కి గౌడ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మధుయాష్కి గౌడ్ మాతృాఎమూర్తి అనసూయమ్మ మరణం విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ శుభోదయ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల పోచమ్మ ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. .ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ అధ్యక్షులు బుచ్చన్నగరి శ్రీకాంత్ , మహేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అర్గాలా రివైవ్

- వైద్య పునరావాస కేంద్రం ప్రారంభం - శస్త్రచికిత్స ముందు, తరువాత సేవలే లక్ష్యం







హైదరాబాద్, మేజర్ న్యూస్ : శస్త్రచికిత్స ముందు, తరువాత సేవలు, ఫిజియోథెరపీ సేవల కోసం ఏర్పాటు చేసిన 'అర్గాలా రివైవ్' వైద్య పునరావాస కేంద్రాన్ని జూబ్లీహిల్స్‌లో ఐటీ, ఈసీ, ఐసీ, లెజిస్లేటివ్ వ్యవహారాల మంత్రి డీ శ్రీధర్ బాబు ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఇది ప్రపంచ స్థాయి మల్టీ స్పెషాలిటీ సెంటర్. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా అర్గాలా హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి యడవల్లి మాట్లాడుతూ ఆర్గాలా రివైవ్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డే కేర్ మెడికల్ రిహాబ్ సెంటర్ అన్నారు. ఆర్థో, న్యూరో, కార్డియాక్, జెరియాట్రిక్ రిహాబ్‌లలో ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల నేతృత్వంలో నిర్దిష్ట లక్ష్యాలు, సమయానుకూల ఫలితాలతో కచ్చితంగా రూపొందించబడిందని తెలిపారు. రోగుల ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కేర్ జోన్‌లను ఈ సెంటర్ కలిగి ఉందని చెప్పారు. రోగి కోలుకోవడంలో శస్త్రచికిత్స ముందు, తరువాత పునరావాసం చాలా కీలకమన్నారు. ఉత్తమ ప్రోటోకలైజ్డ్ పునరావాసం పొందిన రోగులు సాధ్యమైనంత వరకు ఉత్తమమైన ఫలితాలు పొందుతారన్నారు. ఇది పూర్తిగా కోలుకోవడానికి, సాధారణ స్థితికి రావడానికి సహకరిస్తుందన్నారు. కచ్చితమైన శ్రద్ధను నిర్ధారించడం చాలా కీలకమన్నారు. అర్గాలా రివైవ్‌లో డెడికేటెడ్ కేర్ జోన్‌లు అన్ని సూపర్ స్పెషాలిటీ పునరావాస సేవలను అందిస్తాయని తెలిపారు.

అర్గాలా మల్టీ స్పెషాలిటీ రీహాబ్ కేర్ జోన్‌లలో కార్డియాక్ రిహాబ్, న్యూరో రిహాబ్, ఆక్వాథెరపీ జోన్, ఆర్థో రిహాబ్, పెయిన్ మేనేజ్‌మెంట్, జెరియాట్రిక్ కేర్ ఉన్నాయన్నారు. శిక్షణ పొందిన నిపుణులు, అత్యాధునిక పరికరాలు ఈ జోన్‌లో ఉన్న రోగులు వీలైనంత త్వరగా కోలుకోవడానికి అవకాశం కల్పిస్తాయన్నారు. సాధారణ దిన చర్యను ప్రారంభించేందుకు తగిన సంరక్షణ ఇస్తాయన్నారు.

అర్గాలా రివైవ్ గురించి 'అర్గాలా' రెండేళ్ళ క్రితం నిపుణుల బృందం స్థాపించిన హెల్త్‌కేర్ కంపెనీ. మెడికల్ రీహాబిలిటేషన్, ఫిజియోథెరపీ, ప్రీ, పోస్ట్-ఆపరేటివ్ కేర్ సర్వీస్‌లలో ప్రపంచ స్థాయి అనుభవాన్ని సృష్టించడం కంపెనీ ప్రధాన లక్ష్యం. 'ఎట్-హోమ్ మెడికల్ రిహాబ్' లో గణనీయమైన విజయం, అనుభవాన్ని సాధించిన తరువాత ఇది ఇప్పుడు మెడికల్ రిహాబ్ సేవల కోసం ప్రత్యేక డే కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తోంది.

# మోకాలి శస్త్ర చికిత్సలో అధునాతన పద్ధతులు

- హై టిబియల్ ఆస్టియోటమీ చికిత్స - మేనేజింగ్ డైరెక్టర్, లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘువీరారెడ్డి
- లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ 2024 ప్రారంభం - వివిధ ప్రాంతాల నుంచి 400 మందికి పైగా సర్జన్లు హాజరు






హైదరాబాద్, మేజర్ న్యూస్ : మోకాలి శస్త్రచికిత్సలో అధునాతన పద్ధతులు కలవని లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, SISA ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే రఘువీరారెడ్డి తెలిపారు. అధునాతన హై టిబియల్ ఆస్టియోటమీ అనేది మొత్తం జాయింట్ రీప్లేస్‌మెంట్‌ను ఆలస్యం చేయడం లేదా నివారించడంలో సహాయపడుతుందని చెప్పారు. మోకాలి శస్త్రచికిత్సలో అధునాతన పద్ధతులపై ఎస్ఐఎస్ఏ (సాయ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంజురీ ఆర్థ్రోస్కోపీ) సిల్వర్ జూబ్లీని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రెండు రోజుల లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ 2024 హైదరాబాద్‌లోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 400 మందికి పైగా సర్జన్లు మోకాలి కీళ్ల సంరక్షణపై దృష్టి సారించిన ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియపైనే కాన్ఫరెన్స్‌లో ప్రాథమికంగా దృష్టి కేంద్రీకరించామన్నారు. ఆస్టియోటమీతో ఆరు నుంచి పన్నెండు వారాలలోపు పూర్తిగా కోలుకోవచ్చన్నారు. చాలా మంది ఆరు నెలల్లో సాధారణ జీవితాన్ని ప్రారంభిస్తారన్నారు. పన్నెండు నెలలలో క్రీడలు లేదా ఇతర కార్యకలాపాలలో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌లో మోకాలి కీళ్ల మార్పిడికి బదులు కీళ్ల చికిత్సపై ప్రాధాన్యత ఇచ్చామన్నారు. యువకులు, చురుకైన రోగులలో లేదా పాక్షికంగా గాయపడిన జాయింట్లు ఉన్న రోగులలో ఈ చికిత్స ఉపయోగపడుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టియన్ క్లే మాట్లాడుతూ కీళ్ల నొప్పులు గల రోగులకు సాధారణంగా చికిత్స లేదా జాయింట్ రీప్లేస్‌మెంట్ లేదని చెప్తారన్నారు. కానీ సంరక్షణ అనేది ఏదో ఉందన్నారు. జపాన్‌లో ఆస్టియోటమీ అనే నవల ప్రక్రియ రాత్రపూట ప్రజాదరణ పొందిందన్నారు. ఇది మోకాలి కీళ్ళ నొప్పులకు సాధారణ చికిత్సగా మారిందన్నారు. అనేక దేశాలు ఈ విధానాన్ని అవలంబిస్తున్నాయని చెప్పారు. ఇది ఇప్పుడు సాధారణ ప్రక్రియగా మారిందన్నారు. చురుకైన వ్యక్తులలో మోకాలి మార్పిడి ఎక్కువ కాలం కోల్పోరన్నారు. యూకే అధ్యయనం ప్రకారం.. అటువంటి రోగులలో ఇది ఐదేళ్ల కంటే ఎక్కువ ఉండదని సూచిస్తున్నాయన్నారు. కానీ 65 ఏళ్ల వయస్సులో నిశ్చలంగా ఉన్న వారిలో మోకాలి మార్పిడి శాశ్వతంగా ఉంటుందన్నారు. మోకాలి మార్పిడితో 10 శాతం మంది రోగులు ఆనందంగా ఉన్నారన్నారు. 70 శాతం మంది రోగులు ఇది పూర్తి ఉపశమనం కలిగించలేదని చెప్తున్నారన్నారు. గతం కంటే మెరుగ్గా ఉందని 20 నుంచి 30 శాతం మందిని భావిస్తున్నారన్నారు. మోకాలి మార్పిడి వైఫల్యం రేటు, గతం కంటే అధ్వాన్నంగా ఉందని రోగులు భావిస్తున్నారన్నారు. ఆస్టియోటమీ అత్యధిక స్థాయి సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్రియన్ విల్సన్ మాట్లాడుతూ 40 లేదా 50 ఏళ్ళలో ఉన్న రోగులకు ఆస్టియోటమీ చికిత్స చేస్తారన్నారు. దీని లక్ష్యం కీళ్ల మార్పిడి చేయాల్సిన అవసరం లేని కాలాన్ని పొడిగించడం అన్నారు. ఆస్టియోటమీ అనేది మోకాలి అమరిక దిద్దుబాటు అన్నారు. ఇది సాధారణ జీవనశైలిని అనుమతిస్తుందన్నారు.

## కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ 127 డివిజన్ లోని రంగారెడ్డి నగర్ లో సంక్షేమ సంఘాలు, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి ఎం పి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరిలో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి అంటే మనకి కాంగ్రెస్ ఎంపి అవసరం మనకి కేంద్రం నుండి సరైన నిధులు రావాలి అంటే మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ గెలవాలని పేర్కొన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సాయిశక్తుల కృషి చేయాలని సూచించారు.

## నారాయణ పాఠశాలలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ చే అనేది. గ్రేడ్ 1 కి మారడానికి ఆత్మవిశ్వాసం మరియు జ్ఞానాన్ని పొందేందుకు చిన్నాటలకు కేటాయించే ప్రత్యేక సమయం. ఇది పిల్లల విజయాలను జరుపుకోవడానికి ఒక గొప్ప అవకాశం ఇస్తుంది. ఈ అవకాశాన్ని దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాల బ్రాంచి లోని విద్యార్థులకు కూడా అందించాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు,. కార్యక్రమంలో పిల్లలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లుఅందజేశారు. కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్ ఆర్ ఐ రవి ప్రసాద్ మీన మేడమ్, కోఆర్డినేటర్ - స్వప్న మేడమ్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ దుర్గాభవాని , ఏవో. కిరణ్ కుమారి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కమలమ్మ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ వీరంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్ , చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాజు పటేల్, నాగభూషణం, రామ స్వామి, జగదీష్, మల్లేష్ ,రమేష్ సాగర్, కటిక రవి ,సాయి, సత్తి బాబు , సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



వెంగళరావునగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ తదితరులు. వెంగళరావునగర్, మేజర్‌న్యూస్

## మధు యాష్కి గౌడ్‌కు మాతృ వియోగం

### నివాళులు అర్పించిన మంత్రులు, ఇతర ప్రముఖులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ మాతృమూర్తి యాష్కి అనసూయ (85) సోమవారం ఉదయం పరమ పదించారు. కొన్ని రోజులుగా ఆమె వృద్యాప్య సమస్యలతో కూడిన అస్వస్థతతో బాధపడుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు బంజరాహిల్స్‌లోని ఇంట్లోనే ఆమె పార్థీవ దేహాన్ని ఉంచారు. జాతీయ నేతగా ఎదిగేందుకు చిన్నప్పటి నుంచి తనకు నేర్పిన క్రమశిక్షణ, ఉన్నత చదువులు చదివేందుకు అందించిన ప్రోత్సాహాన్ని మధు యాష్కి గౌడ్ గుర్తుచేసుకొని కంట తడి పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న మంత్రులు, ప్రముఖులు మదు యాష్కి నివాసానికి చేరుకొని అనసూయమ్మ పార్థీవ దేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన ముఖ్యమంత్రి మధుయాష్కిగౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ మరణ వార్త విషయం తెలుసుకున్న ముఖ్యమత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తన సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హయత్‌నగర్‌లో అంత్యక్రియలు అనసూయమ్మ పార్థీవ దేహాన్ని సాయంత్రం హయత్‌నగర్‌లోని పాత ఇంటికి తీసుకురాగా అక్కడ బంధువులు, పాత హయత్‌నగర్ గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై నివాళ్లు అర్పించారు. సాయంత్రం హయత్‌నగర్ రేడియో స్టేషన్ పక్కన ఉన్న వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## నాంపల్లి అసెంబ్లీ సెగ్‌మెంట్ సమావేశంలో పాల్గొన్న సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమల్లేపల్లిలోని ప్రియా గార్డెన్‌లో సోమవారం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశ్ పాటిల్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఏ.ఆర్.ఓ.లు,సెక్టార్ అధికారులు,సూపర్‌వైజర్స్, బి.ఎల్.ఓ.లనుద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో నాంపల్లి నియోజకవర్గంలో పోలింగ్ శాతంను మరింత పెంచేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నాంపల్లి అసెంబ్లీ ఆర్.ఓ. లావణ్య,ఏ.ఆర్.ఓ. ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,బల్దియా సర్కిల్-12 డిప్యూటీ కమీషనర్ నాగేశ్వర్‌రావుతోపాటు సెక్టోరల్ అధికారులు,సూపర్‌వైజర్లు, బి.ఎల్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ శుభోదయ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీ అధ్యక్షులు బుచ్చన్నగరి శ్రీకాంత్ రెడ్డి, కాలనీ నాయకులు కంచగట్ల మల్లేష్,పాల్గుల శ్రీను,తోటకూర సురేష్ రెడ్డి,నరసింహారెడ్డి, చంచురెడ్డి, రామకృష్ణ,భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు. బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,బాల్ నరసింహ,గోపాల్ యాదవ్, లింగంనాయక్ కరీమ్ ,నరసింహ,వెంకట్ రెడ్డి ,నవనీత,నిర్మల,సంధ్య,గిరిజ , తదితరులు పాల్గొన్నారు.

## శారదానగర్‌లో కళాభారతి వారిచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం

### భక్త పోతన ఏకపాత్రాభినయం - సంగీత విభావరి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవసంత నవరాత్రుల సందర్భంగా శారదానగర్‌లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. స్థానిక గాయనీ గాయకులచే భక్తి సంగీత విభావరి, తంగిరాల అరుణ్ కుమార్ చే భక్త పోతన ఏకపాత్రాభినయం రసవత్తరంగా నిర్వహించారు. టి. ఫణిచంద్ర, బ్రహ్మణి, చిన్మయి, తేజస్వి, పర్ణిక, చిరంజీవి అహిరూప్, పలు భక్తి గీతాలు ఆలపించి ఆలరించారు. ఈ కార్యక్రమంలో కళాభారతి కన్వీనర్ కొప్పోలు జగన్నాదరావు, రఘురామయ్య, ప్రసన్నాంజనేయులు, వై. శివరామప్రసాద్, దేవాలయ కమిటి సభ్యులు సి.హెచ్. నరసింహారావు, సత్యారెడ్డి, రామక్రిష్ణ, మాధవరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.యల్. నరసింహారావు, నరసింహారావు, టి. యాదగిరిరావు, వేణుధరశాస్త్రి, బాబూరావు, లక్ష్మీవీరన్న, లక్ష్మీభాయి, రమ, విఆర్‌కె హనుమంత రావు, శివాజీకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర సత్యనారాయణను సత్కరించిన అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఇమాంపురాలోగల నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణను కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ ప్రత్యేకంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చుడిబజార్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సంఘ సేవకుడు డా. ప్రేమ్ ప్రకాష్ శర్మ ప్రత్యేకంగా అంబేద్కర్‌కు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదేవిధంగా టి.డి.పి. రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకుడు కె.డి. దినేష్‌కూడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేకంగా వారిని ఘనంగా సత్కరించారు.



కాప్రా,మేజర్ న్యూస్.. భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం అఖిల భారత వంశరాజు అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్. మల్లేష్ వంశరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్యామల శంకర్ వంశరాజు, రాజు వంశరాజు, రాజేష్ వంశరాజు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా మల్లేష్ వంశరాజు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృాఎషి చేసే ఈటల రాజేందర్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి వస్తేఅన్నివర్గాలప్రజలకు మేలుజరుగుతుందనిఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి, ఆల్ ఇండియా వంశరాజు సంఘం అధ్యక్షులు పల్లె సత్యం వంశరాజ్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, జిల్లా కన్వీనర్ అమర్ మోహన్ రెడ్డి, అక్కల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఎస్‌కెయులను ప్రారంభించిన ట్రావెల్ అండ్ లైఫ్ స్టైల్ బ్రాండ్ స్విస్ మిలిటరీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రీమియం, వినూత్న ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన జీవనశైలి బ్రాండ్, స్విస్ మిలిటరీ, దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, ట్రావెల్ గేర్ విభాగంలో కొత్త ఎస్ కె యు లను ప్రారంభించినట్లు వెల్లడించింది.స్విస్ మిలిటరీ తమ నూతన ట్రావెల్ గేర్ ఉత్పత్తులను పరిచయం చేయాలనే నిర్ణయం భారతదేశంలోని శక్తివంతమైన మార్కెట్ ద్వారా నడపబడుతుంది. స్విస్ మిలిటరీ యొక్క ఈ వ్యూహాత్మక చర్య భారతీయ వినియోగదారుల యొక్క పెరుగుతున్న ఆకాంక్షలు మరియు ప్రీమియం లగేజ్ , ట్రావెల్ గేర్‌ల కోసం పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఉంటుంది. కొత్త ఉత్పత్తి శ్రేణిలో 8-వీల్ డిజైన్‌లు , అల్యూమినియం ట్రాలీల వంటి ప్రత్యేక స్పెసిఫికేషన్‌లతో వివిధ రంగులలో తొమ్మిది ట్రావెల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇవి కార్యాచరణ మరియు సరసమైన ధర పరంగా పరిశ్రమలో నూతన ప్రమాణాలను ఏర్పరుస్తాయి.స్విస్ మిలిటరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనూజ్ సాహ్నీ మాట్లాడుతూ తమ ఆవిష్కరణలు , విస్తరణ ప్రయాణాన్ని స్విస్ మిలిటరీ కొనసాగిస్తున్నందున, మా సరికొత్త శ్రేణి ట్రావెల్ గేర్ ఉత్పత్తులను ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉంది. మా లక్ష్యం కేవలం మా కస్టమర్ల అంచనాలను అందుకోవటం మాత్రమే కాదు, వాటిని అధిగమించడం , ఈ తాజా కలెక్షన్ అసమానమైన నాణ్యత మరియు కార్యాచరణను అందించడంలో మా అంకితభావాన్ని సూచిస్తుందని అన్నారు. దక్షిణ భారతదేశంలో స్విస్ మిలిటరీ విస్తరణలో అచలా కమర్షియల్ వెంచర్స్ వంటి రిటైలర్‌లతో కీలకమైన భాగస్వామ్యాలు తోడ్పాటు వుంది దక్షిణ భారతదేశంలో మా కార్యకలాపాలను విస్తరించడం అనేది ఈ ప్రాంతంలో మా కస్టమర్‌లకు సేవలందించాలనే మా నిబద్ధతలో ఒక కీలకమైన ముందడుగు. హైదరాబాద్, చెన్నై మరియు త్రివేంద్రంలో మా ప్రస్తుత కార్యకలాపాలతో , దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలలో మా పరిధిని విస్తరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని స్విస్ మిలటరీ, మేనేజింగ్ డైరెక్టర్,అనుజ్ సాహ్నీ అన్నారు.

## 55 వేల్ ఉద్యోగాలను సృష్టించిన అప్‌గ్రాడ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆసియాలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ స్కిలింగ్, వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్ మేజర్‌లలో ఒకటైన 'అప్‌గ్రాడ్' ఒకే సంవత్సరం యాభై ఐదు వేల ఉద్యోగాలు సృాఎష్టించిందని అప్‌గ్రాడ్ సహ వ్యవస్థాపకుడు, ఎండీ మయాంక్ కుమార్ తెలిపారు. వార్షిక ప్లేస్‌మెంట్‌లలో స్థిరమైన వృాఎద్ధి, ఈ ఉద్యోగాల కల్పనతో ఎఫ్వై24 ముగించామన్నారు. కొత్త ఉద్యోగాలు, కెరీర్ స్విచ్‌లు, ప్రమోషన్ల ద్వారా దాదాపు మూడు వేల మంది జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వార్షిక సీటీసీ రూ. 4.5 ఎల్పీఏ నుంచి గరిష్టంగా రూ. 1.80 కోట్ల వరకు ఉంటుందన్నారు. మార్కెటింగ్, డేటా, టెక్ డొమైన్‌లలో నియామకాలు బలంగా ఉన్నాయన్నారు. దాదాపు 50 శాతం మంది అభ్యాసకులు ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో ఉన్నారన్నారు. మిగిలిన వారు పూణే, కోల్‌కతా, హైదరాబాద్, నోయిడా, గుర్గావ్, అహ్మదాబాద్‌లలో ఉన్నారని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ప్రాంతాలు కూడా ప్రతిభను ప్రరోత్సాహించే మార్కెట్‌లుగా ఉన్నాయన్నారు. కోవిడ్ అనంతరం మహిళా నిపుణులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి లేదా 'రిటర్న్‌షిప్' ప్రోగ్రామ్‌ల ద్వారా వర్క్‌ఫోర్స్‌లో తిరిగి ప్రవేశించడానికి ప్రోత్సాహం ఉందన్నారు. దాదావు మూడింట రెండు వంతుల మహిళా నిపుణులు చేరారన్నారు. అప్‌గ్రాడ్ జెన్‌ఏఐ, డేటా,ఏఐ/ఎంఎల్, టెక్నాలజీలో ఉచిత కోర్సుల కోసం 1.4 లక్షలకు పైగా నమోదు చేసుకున్నారన్నారు. ఎఫ్వై24లో అప్‌గ్రాడ్ ఎంటర్‌ప్రైజ్ ఆర్మ్ దాదావు ఆరు లక్షల మంది కార్పొరేట్ నిపుణులకు శిక్షణ ఇచ్చామన్నారు. పోర్ట్‌ఫోలియో ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా ఒక సంవత్సరంలో వెయ్యి మధ్య, పెద్ద క్లయింట్‌లకు సేవలు అందించిందన్నారు. భారతదేశం అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్, స్కిలింగ్ మేజర్‌గా స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుందన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాణిక్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చుడిబజార్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి టి.పి.సి.సి. సీనియర్ నాయకుడు మాణిక్‌రావు ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్తీ కమిటీ నిర్వాహకులు మాణిక్‌రావును ప్రత్యేకంగా సత్కరించారు.

# ఘనంగా శ్రీ వైద్యనాథ ఆరోగ్య సేవా సమితి ప్రథమ వార్షికోత్సవం

## పాల్గొన్న ప్రముఖులు, విశ్వకర్మ నాయకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ వైద్యనాథ ఆరోగ్య సేవా సమితి అధ్యక్షులు సత్యానంద్ వారి కార్యవర్గం చిన్న పిల్లల ఆరోగ్యం గురించి ఒక మంచి సంస్థ ఏర్పాటు చేయడం సంతోషదాయకమని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలోని జగద్గిరగుట్ట ప్రాంతంలోని శ్రీ కాళికాదేవి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమితి ప్రథమ వార్సికోత్సవ సమావేశానికి శ్రీశ్రీ ఏకదండి పీఠాధిపతులు కార్ణాటక యాదగిరి మఠం కుమార స్వామి గురువు ప్రత్యేక అతిదిగా విచ్చేయగా, శ్రీ హోలిస్టిక్ ఆసుపత్రి చైర్ పర్సన్ రామచంద్రరావు, లయన్ క్లబ్ వేణుగోపాల్, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్చారిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సమ సమాజ నిర్మాణ కర్తలు విశ్వబ్రహ్మణులని, సమాజంలోని అన్ని జాతులకు అండగా నిలబడే వ్యక్తులు విశ్వబ్రహ్మణులు అని ఈ సందర్భంగా అతిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విశ్వకర్మ సమ సమాజ నిర్మాణ కర్త విశ్వకర్మ పేరున విశ్వకర్మ కౌన్సిల్ యోజన స్కీమ్ ద్వారా దాదాపు 15 కుల సంఘాలను ఆర్దికంగా ఆదుకోవడానికి ప్రధాని నరేంద్ర మోఢీ తీసుకురావడం నిజంగా హర్షణీయమని వారు పేర్కొన్నారు.

# ఎర్లీ బర్డ్ పథకాన్ని వినియోగించుకుని 5 శాతం రిబేట్ పొందండి

## జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎర్లీ బర్డ్ పథకాన్ని వినియోగించుకొని ఈనెల 30 లోపు ఆస్తి పన్ను చెల్లించి 5 శాతం రిబేట్ పొందాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను చెల్లింపునకు సంబంధించి ఎర్లీ బర్డ్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎర్లీ బర్డ్ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించినట్లయితే పన్ను మొత్తం లో ఐదు శాతం రిబేట్ పొందవచ్చని తెలిపారు. ఎర్లీ బర్డ్ పథకంతో ఇప్పటివరకు 230 కోట్ల రూపాయల పన్ను వసూలు అయిందని తెలిపారు. హైదరాబాద్ నగర ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిర్ణీత సమయంలో గా ఆస్తి పన్ను చెల్లించి రిబేటు పొందాలని సూచించారు.





# సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే మాధవరం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా లోక కల్యాణార్థం ప్రతియేటా నవమి రోజున జరువుకునే సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించాలని కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి కూకట్పల్లి రామాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచి నీరు చలువ పందిళ్ళు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వేసవి తాపం వల్ల ప్రజలు ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో కూలర్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, చైర్మన్ తులసి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ కండిషనర్ మార్కెట్లోకి ప్రవేశించిన సెల్లెకర్ గాడ్జెట్స్ లిమిటెడ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్ వస్తువుల ల్యాండ్స్కేప్లో ఎమర్జింగ్ కన్స్యూమర్ డ్యూరబుల్స్ కంపెనీ సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్, ఎయిర్ కండీషనర్ రేంజ్ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందనీ సంస్థ ప్రతినిదులు తెలిపారు. కొన్నేళ్లుగా, సెల్లెకోర్ మొబైల్లు, స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్లు, కిచెన్ ఉపకరణాలు, స్మార్ట్ వేరబుల్స్ మరియు హియరబుల్స్ వంటి విభిన్న రకాల ఉత్పత్తులను అందించింది, కస్టమర్ సంతృాఎప్తికి భరోసా ఇస్తుంది. మరియు గృాఎహోపకరణాల మార్కెట్ను జయించింది మరియు ఇప్పుడు లకు పెరుగుతున్న డిమాండ్లో దాని మూలాలను బలంగా విస్తరిస్తోంది. సమగ్ర సాంకేతిక పరిష్కారాన్ని అందించడంలో సెల్లెకార్ యొక్క అంకితభావం ఎయిర్ కండీషనర్లను ఆవిష్కరించడానికి దారితీసిందన్నారు. దాని దీర్ఘకాలిక వ్యాపార వృాఎద్ధి ప్రణాళికలలో భాగంగా, సెల్లెకోర్ గృాఎహోపకరణాల రంగంలోకి ప్రవేశించింది మరియు ఈ విభాగంలో విశేషమైన వృాఎద్ధిని సాధించింది. ఈ విజయం సెల్లెకార్ని దాని ఉత్పత్తి ఆఫర్లను విస్తృాఎతం చేయడానికి ప్రేరేపించింది. ఈ ఏప్రిల్లో, సెల్లెకోర్ తన విలువైన వినియోగదారులకు సరసమైన సౌకర్యాన్ని అందిస్తూ, దాని కొత్త లైన్ లను పరిచయం చేయాలని యోచిస్తోంది. ఎండాకాలం వచ్చిందంటే పాదరసం పెరగడం వల్ల ఏసీల డిమాండ్ విపరీతంగా పెరుగుతుంది. కాబట్టి, మరింత చల్లదనాన్ని మరియు మరింత చిరునవ్వులను అందించడానికి, సెల్లెకార్ ఎయిర్ కండీషనర్ల శ్రేణితో ముందుకు వచ్చింది. జీవనశైలి ల్యాండ్స్కేప్ అభివృాఎద్ధి చెందుతున్నందున, ఏ సి లు విలాసవంతమైన వస్తువుగా కాకుండా అవసరంగా మారాయి. కాబట్టి, వారు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో సౌకర్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ ప్రదేశంలోకి ప్రవేశిస్తున్నారు. తలసరి ఆదాయం పెరిగినట్లు కూడా గమనించబడింది, ఇది ప్రజలు తమ సౌలభ్యం కోసం ఎక్కువ ఖర్చు చేయవలసి ఉందని సూచిస్తుంది. అందుకే చాలా మందికి ఏసీలు అందుబాటులోకి వచ్చాయి.

CELLECOR
EXPANDING POSSIBILITIES

## భవన నిర్మాణ కూల్చివేత వ్యర్థాల తొలగింపు కొరకు పైడ్ సర్వీస్

### జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో నిర్మాణ , కూల్చివేత వ్యర్థాలను (వ్రా / వ్రా) డోర్-స్టెప్ నుండే తొలగించు సేవలను (పైడ్ సర్వీస్) అందిస్తున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు .హైదరాబాద్ నగర పౌరులు తమ భవన నిర్మాణం, వునరుద్ధరణ మరియు మరమ్మత్తు నుండి ఉత్పన్నమయ్యే వ్రా వ్యర్థాలను డోర్ స్టెప్ నుండి తీసుకొని వెళ్ళుటకు గాను నగదు చెల్లింపు సేవలను జిహెచ్ఎంసి ఆమోదించిన ఏజెన్సీల ద్వారా ఈ క్రింది సదుపాయాల ద్వారా పొందవచ్చు. 3. క్రింది టోల్-ఫ్రీ నెంబర్ , సర్కిల్ వైస్.

() 2-ఉప్పల్, 3- హయత్నగర్, 4-ఎల్బి నగర్, 5- సరూర్నగర్, 6- మలక్పేట్, 7-సంతోష్నగర్, 16-అంబర్పేట్, 19-యూసుఫ్గూడ, 20- శేరిలింగంపల్లి, 21-చందానగర్, 22 ఆర్సి వురం మరియు పఠాన్ చెరు, 23-మూసాపేట్, 24-కూకట్పల్లి, 25- కుతుబుల్లాపూర్, 26-గాజులరామారం సర్కిల్స్ కు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800-120-1159, వాట్సాప్ నెంబర్ 9100927073 ()8-చంద్రాయణ గుట్ట, 9-చార్మినార్ 10-ఫలక్ నూమ, 11-రాజేంద్రనగర్, 12-మెహదీపట్నం, 13-కార్వాన్, 14-గోషామహల్, 18-జూబ్లీహిల్స్, 1- కాప్రా, 15-ముషీరాబాద్, 17- ఖైరతాబాద్, 27-అల్వాల్, 28-మల్కాజ్ గిరి, 29-సికింద్రాబాద్ 30- బేగంపేట్ సర్కిళ్లకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్లు 1800-203-0033, వాట్సాప్ నంబర్ 7330000203. నగర పౌరులు వారి వ్రా వ్యర్థాలను తమ ప్రాంగణంలోని గేట్కు సమీపంలో నిల్వ చేసి, పైన పేర్కొన్న కమ్యూనికేషన్ మోడ్లలో ఏదైనా ఒకదాని ద్వారా వాటిని ఎత్తివేయడానికి అభ్యర్థనను పంపి సంబధిత నగదును వారి వ్రా వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీ వారికి చెల్లింపు చేయవలయును. వారు వెంటనే అవసరమైన వాహనాలను సమకూర్చి వ్యర్థాలు తీసికొని వెళతారు. సి అండ్ డి వ్యర్థాలతో ఇతర వ్యర్థాలను కలప వద్దని నగర పౌరులను కోరడమైనది. తద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, నీటి వనరులను రక్షించడానికి, వరదలను నివారించడానికి, భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించేలా సుస్థిరమైన స్వచ్ఛ హైదరాబాద్ కోసం నిర్మాణ కూల్చివేత వ్యర్థాల నిర్వహణ సజావుగా జరిగేలా ప్రజలు జిహెచ్ఎంసి ఆమోదిత వ్రా వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీల సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

## వన్ ఫిన్ టెక్ సంస్థథ సహకారంతో అసెట్ మేనేజ్మెంట్ సెక్టార్లో ప్రవేశించిన వన్ పాయింట్ వన్ సొల్యూషన్ సంస్థ

1POINT™
BUSINESS PROCESS PARTNERS

సోమాజిగూడ/మేజర్ న్యూస్: టెక్నాలజీ-ఎనేబుల్డ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్ సేవలలో ప్రముఖ ప్రొవైడర్ అయిన వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్, అసెట్ మేనేజ్మెంట్ సెక్టార్లోని ప్రముఖ ఆటగాళ్లలో ఒకరితో కొత్త క్లయింట్-విజయాన్ని పొందినట్లు ప్రకటించింది. అదే సమయంలో, వన్ పాయింట్ వన్ దేశంలోని ప్రముఖ ఫిన్టెక్ ప్లేయర్కు సీటు సామర్థ్యాన్ని కూడా పెంచింది. చెల్లింపు సొల్యూషన్స్ ప్రొవైడర్ తో ఒప్పందం నిబంధనల ప్రకారం, వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్కు ఎండ్-టు-ఎండ్ మర్చంట్ ఆరిజినేషన్ మరియు సర్వీసింగ్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడ్డాయి, దాని కార్యాచరణ సామర్థ్యాన్ని 7 సీట్ల నుండి ఆకట్టుకునే 160+ సీట్లకు విస్తరించింది. ప్రారంభ ఒప్పందం నుండి ఈ విశేషమైన బహుళ-రెట్లు పెరుగుదల వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ సేవల యొక్క సామర్థ్యాలు మరియు విశ్వసనీయతపై క్లయింట్ యొక్క విశ్వాసాన్ని సూచిస్తుంది. ఈ వ్యూహాత్మక కూటమి నిబంధనల ప్రకారం, వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్కు ఎండ్-టు-ఎండ్ మర్చంట్ ఆరిజినేషన్ మరియు దాని బెంగళూరు డెలివరీ సెంటర్ ద్వారా సర్వీసింగ్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడ్డాయి, ఇది కంపెనీ పరిణామంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ఈ కార్యకలాపాలను ప్రారంభించడం ద్వారా, వన్ పాయింట్ వన్ ఫిన్టెక్ సెక్టార్లో పూర్తి-సేవ ప్లేయర్గా మారింది, అంతరాన్ని తగ్గించడానికి మరియు ఆన్-బోర్డింగ్ వ్యాపారులకు ఆకట్టుకునే అనుభవాలను సృాఎష్టించడానికి కార్యకలాపాలను మార్చడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్య కార్యకలాపాలలో ధృాఎవీకరణ, డాక్యుమెంటేషన్ ప్రాసెసింగ్, కస్టమర్ సపోర్ట్, బ్యాంకింగ్ కార్యకలాపాలు, టిక్కెట్ నిర్వహణ మరియు అంతర్జాతీయ చెల్లింపు ఎనేబుల్మెంట్ ఉంటాయి. ఒప్పందం యొక్క నిబంధనల ప్రకారం, వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్స్ (అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ)కి సిప్ ల యాక్టివేషన్ మరియు రెన్యూవల్స్ సేవలను అందిస్తుంది. ఈ భాగస్వామ్యాన్ని నిర్మించడం, వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ యాక్టివేషన్, క్రాస్-సెల్/అప్-సెల్ మరియు సర్వీసింగ్ డొమైన్లలోకి ప్రవేశించడం ద్వారా దాని పరిధులను విస్తృాఎతం చేయడానికి సిద్ధంగా ఉంది. వన్ పాయింట్ వన్ యొక్క నవీ ముంబై డెలివరీ సెంటర్ నుండి కార్యకలాపాలను ప్రారంభించడం వలన అసమానమైన కస్టమర్ సేవలతో మరియు వ్యాపార వృాఎద్ధిని నడపడానికి తగిన అనుభవాలను అందించడంపై బ్రాఎండం దృాఎష్టి సారించడానికి వీలు కల్పిస్తుంది.